

భక్తుల సౌకర్యాలపై టిటిడి ఈవో ఆరా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమలలోని సప్తగిరి సత్రాలు, సీఆర్‌ఓ కార్యాలయాన్ని టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌లతో కలిసి శనివారం తనిఖీలు చేశారు. మొదట సప్తగిరి సత్రాలు వద్ద గదులను పరిశీలించి కారిడార్లు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, పరుపులు, మంచాలు, బెడ్‌షీట్లను ఆయన పరిశీలించారు. గదులను ఆధునీకరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ 2 సత్యనారాయణ, ఈఈలు వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈ (ఎలక్ట్రికల్) చంద్రశేఖర్, డిప్యూటీ ఈవో ఆర్2 హరీంద్రనాథ్, వీజీఓలు రామ్ కుమార్, సురేంద్ర, ఏఈవో నాయుడు పాల్గొన్నారు.



కీచక మృగాలపై కన్నెర్ర

- ఏరియా ఆస్పత్రుల్లో నిరసనల వెల్లువ
- భారీ బైక్‌ర్యాలీలు, మానవహారాలు, వినతులు

నాయుడుపేటలో..

రాళ్లబూదుగూరులో..

ప్రజాశక్తి - యంత్రాంగం

కలకత్తాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రాత్రి డ్యూటీలో ఉన్న ట్రైనీ వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి, పాశవికంగా హత్య చేసిన కేసులో కీచకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. తిరుపతిలో జూనియర్ డాక్టర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్విమ్స్ నుంచి ఎస్‌వి మెడికల్ కళాశాల, కార్పొరేషన్ కార్యాలయం, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్, జ్యోతి థియేటర్, క్రైం, ట్రాఫిక్ పోలీసు స్టేషన్, మహతి ఆడిటోరియం, ప్రకాశం రోడ్డు, బాలాజీ కాలనీ, ఎస్వీ యూనివర్సిటీ వరకూ ర్యాలీ సాగింది. అఘాయిత్యానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమీర్న్, డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, శరత్ చంద్ర పాల్గొన్నారు.

తిరుపతి ఎంఆర్‌పల్లి సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు అక్బర్, నవీన్ మాట్లాడుతూ ఘటన జరిగి ఎనిమిది రోజులు గడుస్తున్నా కేసులో ఎటువంటి పురోగతి లేదని, తూతూమంత్రంగా దర్యాప్తు జరుగుతోందన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ సిఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వినోద్, నరేంద్ర, బాల, వీరేష్, వినయ్, ఓంరాజు, మంజుల పాల్గొన్నారు. జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరరసనకు ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జయంతి, డాక్టర్ పి.సాయిలక్ష్మి సంఘీభావం ప్రకటించారు. అఘాయిత్యానికి పాల్పడిన ముద్దాయిలను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇది మరో నిర్భయ ఘటనను తలపిస్తోందన్నారు. చంద్రగిరి టవర్‌క్లాక్ వద్ద నిరసన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ పాల్గొన్నారు. నారావారిపల్లి, కొటాల పిహెచ్‌సిల వైద్య సిబ్బంది నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చంద్రమోహన్, శ్రీ సత్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

గూడూరు ఏరియా ఆస్పత్రి వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ డాక్టర్లు లేకపోతే సమాజం ఉండదని, ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలన్నారు. ఈ నిరసనలో డాక్టర్లు మైథిలి, రాజా ,హరికష్ణ ,జనార్దన్ రెడ్డి, రోహిణి, స్వరాజ్యం పాల్గొన్నారు. సత్యవేడు సిహెచ్‌సి, పిహెచ్‌సి వైద్యులు, హెల్త్‌కేర్ వర్కర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఎంఆర్‌ఒ టివి సుబ్రమణ్యంకు వినతిపత్రం సమర్పించారు. సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సురేష్, డాక్టర్ మానస, హరిప్రసాద్, సోహైల్, చిన్న పాండురు సూపరింటెండెంట్ డాక్టర్

పుత్తూరులో...

అనిత పాల్గొన్నారు.

పుంగనూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆర్‌కె అయూబ్‌ఖాన్ ఓ ప్రకటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్వేటినగరం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నగర వీధుల్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భాగ్యలక్ష్మి, శతీబాఘ్యం. దివ్య పాల్గొన్నారు. సదుం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పకుమారి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. వైద్యాధికారులు సోమశేఖర్, విష్ణుప్రియ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి వద్ద నిరసన తెలిపారు. నిందితులు ఎవరో స్పష్టమవుతున్నా చర్యల్లో జాప్యం ఎందుకు అర్థం కావడం లేదని డాక్టర్లు ప్రశ్నించారు. స్థానిక ఎహెచ్‌లోనూ పోలీసు ఔటపోస్టును ఏర్పాటు చేయాలని కోరారు. పుత్తూరు ఆస్పత్రి వద్ద వైద్యులు, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కృష్ణకాంత్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువయ్యిందన్నారు. మెడికల్ కాలేజీలో సిసి కెమెరాలు పనిచేయకపోవడం దారుణమన్నారురు. ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు పల్లవి, అశోక్ వర్ధన్, నీలి ఉదయ్, ధనుష్, ప్రకాష్ పాల్గొన్నారు. నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, నాయుడుపేట పోలీసు స్టేషన్ వద్ద డాక్టర్లు నిరసన తెలిపారు. ఎస్‌ఐకు వినతిపత్రం సమర్పించారు. డాక్టర్లు హరిప్రియ, చంద్రకళ, రామసుబ్బయ్య, వెంగయ్య చైతన్యస్రవంతి పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా కేంద్రంలో ఐఎంఎ నేతృత్వంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి ముందు డాక్టర్లు చేపట్టిన నిరసనకు ఎంఎల్‌ఎ గురజాల జగన్మోహన్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బంగారుపాళ్యం జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ప్రధాన వైద్యురాలు శిరీష, వైద్యులు జ్యోతి స్వరూప, విజయ్ కుమారి, శాలిని పాల్గొన్నారు. శాంతిపురంలో ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్లు శివకుమారి,ఉషారాణి, వంశీకష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో...

విజయపురంలో..

హక్కులను కాలరాసేలా కొత్త చట్టాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేలా ఉన్న కొత్త చట్టాలను ఉపసహరించుకోవాలని, ప్రజావ్యతిరేక సెక్షన్లను తొలగించాలని న్యాయవాద సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక యూత్ హాస్టల్ లో కాంగ్రెస్ లీగల్ సెల్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, అల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, బిసి న్యాయవాద సంఘం, ఇతర ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కొత్త చట్టాలు (బి ఎన్ ఎస్, బిఎన్ఎస్ఎస్, బి ఎస్ ఏ) పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శి వై.షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి చట్టాలే కొత్త చట్టాల కంటే మెరుగ్గా ఉన్నాయని, న్యాయవ్యవస్థ కంటే కూడా పోలీసులకు ఎక్కువ అధికారాలను కట్టబెట్టడం రాచరిక పాలన వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి పత్తికొండ మురళి మాట్లాడుతూ ఒక నేరం జరిగినప్పుడు పోలీసులు ఎఫ్ ఐ ఆర్ ను కచ్చితంగా వెంటనే నమోదు చేసి, తర్వాత నేరంపై విచారణ చేయాలని పాత నేర చట్టాలు చెబుతుండగా, కొత్త నేర చట్టాల ప్రకారం పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకుండానే మూడు రోజుల వరకు ప్రాథమిక విచారణ చేసిన అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలా!? వద్దా!!? అని పోలీసులే నిర్ణయించే అధికారం కల్పించారన్నారు. దీనితో పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చినట్లేనని, పోలీసులు కేసు నమోదు చేయనిపక్షంలో కోర్టు ఆదేశాల ప్రకారం

ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొనే అవకాశం ప్రజలకు ఉండగా కొత్త చట్టాలలో కోర్టు అధికారాలను తొలగించారని, నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత 24 గంటల్లో కోర్టులో హాజరు పరచాలని, అవసరమైతే విచారించడానికి 15 రోజుల్లోగా పోలీసులు మళ్లీ నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని, పాత చట్టాలు చెబుతుండగా , 90 రోజుల వరకు కూడా నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని కొత్త చట్టాలు చెప్పడం అంటే నేరం చేయని వారు కూడా నెలల కొద్ది జైల్లో మగ్గిపోయే అవకాశం వస్తుందని అన్నారు. కాంగ్రెస్ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.రవి మాట్లాడుతూ నిందితులను కోర్టుకు హాజరపరిచేటప్పుడు అరుదైన కొన్ని కేసుల్లో మాత్రమే సంకెళ్లు వేయాలని, నేరం రుజువు గాని నిందితులను సంకెళ్లు వేసి అవమాన పరచకూడదని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి అన్ని కేసుల్లోనూ నిందితులకు సంకెళ్లు వేయవచ్చునని కొత్త చట్టాన్ని తీసుకురావడం, ఏ నాగరికత ఈ చట్టంలో ఇమిడి ఉందో అర్థం కావడం లేదన్నారు. నిందితులపై నేరం రుజువైన తర్వాతనే వాళ్ల ఆస్తులను జప్తు చేసే అధికారం పాత చట్టాల ప్రకారం కోర్టుకు మాత్రమే ఉండగా, కొత్త చట్టాల ప్రకారం నేరం రుజువు కాకపోయినా వారి ఆస్తులను ఏ పోలీసు అధికారైన జప్తు చేయవచ్చునని కొత్త చట్టాల్లో చెప్పడం చాలా ప్రమాదకరమని అన్నారు.ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బొకం రమేష్ మాట్లాడుతూ పోలీసు కస్టడీలో నిందితులు ఉన్న సమయంలో లాకప్ డెత్, రేప్ లాంటి సంఘటనలు జరిగినప్పుడు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ విచారణ జరపాలని పాత చట్టాలు చెబుతుండగా కొత్త చట్టాల ప్రకారం తహసీల్దార్ విచారణ జరిపితే సరిపోతుందని చెప్పడం న్యాయవ్యవస్థ అధికారాలను తగ్గించడమే అవుతుందని, కొత్త నేర చట్టాలతో సత్వర న్యాయం మాట అటు ఉంచితే, న్యాయప్రక్రియను సంక్లిష్టం చేసే పరిస్థితులు ఏర్పడి పోలీసు రాజ్యం తద్వారా రాచరిక పాలనకు కొత్త చట్టాలే నాంది పలుకుతాయని, పాత చట్టాలలో ఉండే రాజా ద్రోహం సెక్షన్ 124 ఏ ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ దానిని మళ్లీ దేశద్రోహం పేరుతో యధాతథంగా బి.ఎన్.ఏస్. సెక్షన్ 150 లో తీసుకురావడం సుప్రీంకోర్టును దిక్కరించడమే అవుతుందని అన్నారు. బి సి న్యాయవాద సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ ఆర్టికల్ 343 ప్రకారం అన్ని చట్టాలకు ఆంగ్లంలో అందరికి అర్థం అయ్యే విధంగా పేర్లు పెట్టాలని ఉండగా, ఎవ్వరికి అర్థం కాని పేర్లను పెట్టడం సబబు కాదని, ప్రజా బహుళ్యంలో ఉన్న పాత చట్టాలు వాటి సెక్షన్లను మార్చడం వలన ప్రజలు తమ న్యాయ పరిజ్ఞానం కోల్పోతారని అన్నారు. అనంతరం రౌండ్ టేబుల్లో సమావేశంలో 24వ తేదిన విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమం లో పాల్గొనాలని తీర్మానించారు. న్యాయవాదులు లక్ష్మన్న, గొంది హరినాద్ నాయుడు, గిరి, నేతాజీ, భాను, వెంకట్, అజయ్, అమరేశ్వరి పాల్గొన్నారు.

మన ఆస్పత్రుల్లో భద్రత ఉందా..!

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అమ్మ జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మనిస్తారు. అందుకే అమ్మకు ఎంతో విలువ ఇస్తామో అంతే విలువను వైద్యులపైనా చూపుతాం. మానవ సృష్టికే అతి కీలకమైన మగువను విశ్వం మొత్తం కీర్తిస్తారు. కీలకమైన వైద్య రంగంలో ప్రవేశించే స్త్రీకి మరింత ఆరాధన ఉంటుంది. కానీ ఇటీవల కాలంలో స్త్రీలు వైద్య రంగంలోకి ప్రవేశించాలంటేనే వణుకుతున్నారు. ఉద్యోగం, విలువ మాట దేవుడెరుగు కనీసం మాన, ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోతోంది. దేశ వ్యాప్తంగా నిత్యం ఏదో ఓ చోట వైద్యులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కోలకత్తాలోని కారే హాస్పిటల్‌లో చోటు చేసుకున్న ఘటన యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఓ ట్రైనీ డాక్టరును మానభంగం చేసి, హత్య చేసిన ఘటన వెలుగు చూడడంతో జూనియర్ డాక్టర్లు దేశ వ్యాప్తంగా భగ్గుమన్నారు. విధులు బహిష్కరించి ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. ఇలాంటి ఘటనపై 9 రోజులైన ప్రభుత్వంలో చలనం లేకపోవడం గమనార్హం.

కోలకత్తాలోని ఆర్‌జి కార్ మెడికల్ కళాశాలకు చెందిన ఆసుపత్రిలో ఈ నెల 9న పోస్ట్‌గ్రాడ్యూయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ట్రైనీ డాక్టరు రాత్రి విధుల్లో ఉంది. పదో తేది ఉదయం అదే మెడికల్ కళాశాలలోని సెమినర్ హాల్‌లో అమె విగతజీవిగా పడి ఉండడాన్ని అక్కడ సిబ్బంది వెలుగులోకి తెచ్చారు. వైద్యురాలి మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టంలో ఆమెపై మానభంగం జరిగి, ఆపై హత్య చేయబడిందని వెల్లడైంది. పై పెచ్చు ఆమెపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనల వీడియో సోషిల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో దేశ వ్యాప్తంగా ట్రైనీ వైద్యులు భగ్గుమన్నారు. దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. అందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాలలో విద్యనభ్యశిస్తున్న వైద్య విద్యార్థులు, స్విమ్స్ అనుబంధంగా ఉన్న పద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో చదువుకుంటున్న వైద్య విద్యార్థులు తరగతులు, విధులు బహిష్కరించి ఐదు రోజులుగా నిరసనలు చేపట్టారు. రాయలసీమలోనే పేరెన్నికగన్న శ్రీవెంకటేశ్వర రామనారాయణ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (ఎస్‌విఆర్‌ఆర్‌జిజిహెచ్) రుయా ఆసుపత్రికి ప్రతిరోజు 1800 మంది వరకు వైద్యసేవల నిమిత్తం వస్తుంటారు. దీంతో పాటు చిన్నపిల్లల ఆసుపత్రి, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో కూడా ఇక్కడ వైద్య విద్యను అభ్యశించే విద్యార్థులు వైద్యసేవలు అందిస్తుంటారు. దీంతో పాటు శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)కు ప్రతి రోజు 1500 పైగా ఓపి సేవలకు వస్తుంటారు. దీనికి అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి మహిళా మెడికల్ కళాశాలలోని విద్యార్థులే స్విమ్స్, ఎస్‌పిఎంసిలో వైద్యసేవలు అందిస్తుంటారు. టిటిడికి చెందిన శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద ఆసుపత్రులో సైతం వందల సంఖ్యలో జూనియర్ డాక్టరు సేవలందిస్తుంటారు. వీరందరూ ఒకసారిగా విధులు బహిష్కరించి, కొలకత్తా ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధుల్లో ఉండే వైద్యులుకు, వైద్య విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆందోళనలు చేపట్టారు. తిరుపతి ఎస్‌విఎంసిలోని ఓ వైద్య విద్యార్థి మానసిక, శారీరక వేధింపులు తాళలేక ఆత్యహత్య చేసుకున్న విషయం మూడు సంవత్సరాల క్రితం చోటుచేసుకున్న విషయం విదితమే. ఘటనలు జరిగినప్పుడు తూతూ మంత్రం చర్యలు, ఇలాంటివి పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు శూన్యం. ఆదివారం నుంచి ఆందోళన మరింత తీవ్రతరం కానుంది.ఏదిఏమైనా ఎక్కడో పశ్చిమ బెంగాల్ ఘటనే కాదు, మన తిరుపతిలోనూ ఏమాత్రం భద్రత ఉందో ఒకసారి పరిశీలించుకుంటే మంచిది.

మండల్ మీట్‌కు హాజరుకాని సభ్యులు

పుంగనూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉత్కంఠ

ప్రజాశక్తి -పుంగనూరు

పుంగనూరు పెద్దిరెడ్డి నియోజకవర్గం కావడంతో ఏ కార్యక్రమం జరిగినా ఉత్కంఠకు దారితీస్తూ, పోలీసులకు పని చెబుతోంది. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం ప్రారంభం కావలసి ఉండగా సభ్యులు హాజరు కాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం జరుగుతుందని అధికారులు అజెండా కాపీని అందరికీ పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా తెదేపా నాయకులు సమావేశం జరిపితే అడ్డుకుంటామని టిడిపి శ్రేణులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులందరూ హాజరయ్యారు. అయితే ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు అందరూ గైర్హాజరయ్యారు. ముందస్తుగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఉదయం నుంచే ఎంపీడీవో కార్యాలయం వద్ద మోహరించారు . సమావేశానికి సింగిరిగుంట, గుడిసి బండ సర్పంచు లు అంజప్ప, శోభారాణి, మండల కోఆప్షన్ సభ్యులు బాబాజాన్లు హాజరై రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. సమావేశం ప్రారంభానికి ముందే పోలీసులు బందోబస్తు రావడం కొంత ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం పార్టీ రూరల్ నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకోవడంతో పోలీసులు, అధికారులలో కొంత ఉత్కంఠత ఏర్పడింది. సమావేశం ప్రారంభమైనప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎవరు రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ రహీం ప్రకటించారు. సమావేశం వాయిదా అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి పల్స్ సర్వే పనులు వేగవంతం చేయాలని సూచించారు. పనులులో ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా బాధ్యత తీసుకున్న పనులు సక్రమంగా చేయాలన్నారు.

సంచార జాతుల అభివృద్ధికి కృషి చేయాలి

ఎస్‌టి జాతీయ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలోని గిరిజనుల, సంచారజాతుల అభివద్ధికి ప్రతి ఒక్క అధికారి కషి చేయాలని నేషనల్ ఎస్.టి కమిషన్ మెంబర్ జాతోతు హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, డి.ఆర్.ఓ పెంచల కిషోర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గిరిజనుల అభ్యున్నతి కొరకు జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, జిల్లాలో గిరిజనులు ఎదుకొంటున్న రెవెన్యూ, అట్రాసిటీ తదితర సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలిచ్చారు. అంతకు మునుపు జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సాదర స్వాగతం పలికారు. ఎస్సీ, ఎస్టీలు ప్రతి ఒక్కరూ చదువుకునేలా వారిని ప్రోత్సహించేలా గిరిజన ప్రాంతాల్లో క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. గిరిజన, ఏకలవ్య హాస్టళ్ళలో విద్యార్థులకు రక్షిత తాగునీరు, పారిశుద్యం, పరిశుభ్రమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. మరమ్మతులకు గురైన స్కూళ్ళను, హాస్టళ్ళను బాగుచేయించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. జిల్లాలోని గిజనులకు సంబందించిన మఠం భూములకు రక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు. తిరుపతిలో గిరిజన భవన్‌ను అధికారులు అన్ని సదుపాయాలతో, అన్ని హంగులతో తీర్చి దిద్ధి గిరిజన సంఘాలకు అప్పగించాలన్నారు.

భారత ఉప రాష్ట్రపతి దంపతులకు ఘన స్వాగతం, వీడ్కోలు

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా నామినేట్ చేయబడిన దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష స్వాగతం పలికినవారిలోఉన్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు. ఉపరాష్ట్రపతి జగదీష్ దన్కర్ దంపతులకు ఇండియన్ ఎయిర్ పోర్ట్ అథారిటీ సభ్యులు, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పిసి రాయల్ ఘన స్వాగతం పలికారు.

శుద్ధి నీటితోనే ఆరోగ్యం: ఎమ్మెల్యే

ప్రత్యేక ప్రతిభా వంతులకు పరికరాలు అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి -పూతలపట్టు: శుద్ధి నీటిని తాగడం వల్ల 60 శాతం వ్యాధులను దూరం చేయవచ్చని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ అన్నారు. పలువొట్ల నిరుపేదలే వ్యాధుల బారిన పడుతున్నారని, తాగునీటి సమస్య ల కారణంగానే ఈ వ్యాధులు వస్తున్నాయని వైద్యాధికారుల ద్వారా గుర్తించారన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ప్రతిభా వంతులకు అవసరమైన పరికరాల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎనిమిది గ్రామాల్లో ఫ్లోరైడ్ అధికంగా ఉన్నట్లు గుర్తించారని ఈ గ్రామాల్లో శుద్ధి నీటి కేంద్రాల ఏర్పాటుకు తన వంతు పూర్తి సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్లోరైడ్ 1.5 శాతం కన్నా అధికంగా ఉన్న నీటిని సేవించడం ప్రమాదకరమని తెలిపారు. పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ ప్రభావతి, టిడిపి మండల కన్వీనర్ దొరబాబు, మురళి నాయుడు, చంద్రమౌళి పాల్గొన్నారు.

పాము కలకలం!

కలకలం సృష్టించిన పాము

ప్రజాశక్తి - తవణంపల్లి: సర్వసభ్య సమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ శనివారం మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందుకు అధికారులు అంత హడావుడిగా ఉన్న సమయంలో కార్యాలయంలోకి ప్రవేశించిన మహిళల విద్యుత్ ఉండగా అకస్మాత్తుగా పరిసర పొదల్లో నుండి ఓ పాము కార్యాలయంలో ప్రవేశించింది. దీంతో భయభ్రాంతులకు గురైన మహిళ సభ్యులు కేకలు వేసుకుంటూ బయటకు పరుగులు తీశారు. ఇంతలో ఎన్ఆర్ఈజిఎస్ సంబంధించిన ఫీల్డ్ సిబ్బంది అక్కడికి చేరుకొని పామును కర్రతో చంపి వేశారు. దీంతో మహిళలు ఊపిరి పీల్చుకున్నారు.

ఎస్‌వి జూలో తెల్లపులుల సఫారీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎస్వీ జూ పార్కులో త్వరలో వైట్ టైగర్ సఫారీని తిరిగి ప్రారంభించనున్నట్లు జూ పార్క్ క్యూరేటర్ సెల్వం తెలిపారు. శనివారం జూ పార్క్ లో మీడియాతో ఆయన మాట్లాడుతూ 2018లో వైట్ టైగర్ సఫారీ ఏర్పాటు చేశామని, కరోనా కారణంగా టైగర్ సఫారీ తాత్కాలికంగా నిలుపుదల చేశామన్నారు. ఇందుకోసం 85 లక్షల రూపాయలు ఖర్చువుతుందని, నాలుగు ఎర్రటి(రాత్రిపూట తిరిగే జంతువులు, పక్షులు) ఎన్ క్లోజర్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. పునుగు పిల్లులు, దేవాంగ్‌పిల్లి, గుడ్లగూబలు, తుమ్మల పందులు వంటి జంతువులను ఉంచుతామన్నారు. 6 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు టీటీడీ రెండు కోట్లు మంజూరు చేసిందని, ఇప్పుడు మరో నాలుగు కోట్లు మంజూరు చేసిందన్నారు. మరో రెండు నెల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. సందర్శకులను మరింతగా ఆకర్షించేందుకు జిరాఫీలను తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని, ఇది ఖర్చుతో కూడుకుందని ఒక్క జత జిరాఫీ తెప్పించాలంటే మూడు కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఎస్ వి జూ పార్క్ లో రెండు జతల జిరాఫీలు అవసరం ఉందని గుర్తించామన్నారు. ఎస్ వి జూపార్కు వార్షిక ఆదాయం 8.50 కోట్లకు చేరిందని, ఈ ఆదాయాన్ని మరింతగా పెంచడానికి కృషి చేస్తామని క్యూరేటర్ సెల్వం తెలిపారు.

వైభవంగా సీతా కోదండ రాముల తెప్పోత్సవం

ప్రజాశక్తి -కార్వేటినగరం: కార్వేటినగరం వేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో శనివారం తెప్పోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీతా, లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములను వేకువ జామున సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్‌కు పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 9 గంటలకు శ్రీసీతాకోదండరాముల ఉత్సవ విగ్రహాలతో పాటు లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం సుందర పుష్కరిణిలో టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెప్పై స్వామి విహరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సురేష్‌కుమార్, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పలమనేరు: గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఉపాధి పనులను వేగవంతం చేయాలని బహుజన ఉపాధి కూలీల సమైఖ్య పలమనేరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శివాడి గోవిందు, డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. శనివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధి కూలీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా రోజు నుండి అధికారులు ఉపాధి పనులు ప్రజలకు కల్పించకుండా ఆలస్యం చేయడం వల్ల అనేకమంది చేయడానికి పనులు లేక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభం నుండి ఉపాధి కూలీలకు ఇస్తున్న కూలి రేట్లు కంటే అదనంగా చెల్లించాలని, కూలీలకు ప్రమాద బీమా, ఇన్సూరెన్స్, పరికరాలు, పని దినాలు పెంచాలని, పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పర్మినెంట్ కమిటీని ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులు బాలయ్య, అధ్యక్షులు శివాడి. గోవిందు, కార్యదర్శి డి వి. మునిరత్నం, కోశాధికారి,డి. ప్రమీల, కోఆర్డినేటర్ మణి,పార్థసారథి, కో.కన్వీనర్లు టి. మునిరత్నం, పెరుమాళ్, సాంబశివ, కోటీశ్వర్, ఆది శేఖర్, చంద్రబాబుతో పాటు ఆరుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతిటౌన్: ఈ నెల 19వ తేదీ శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో ముందస్తు భద్రత ఏర్పాట్లను తిరుపతి కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ శనివారం పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయంలో కలెక్టర్ తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి సంబంధిత అధికారులతో ముందస్తు భద్రత సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. 8 పరిశ్రమలకు భూమి పూజ, 16 పరిశ్రమల ప్రారంభానికి, 5 పరిశ్రమలకు ఎంఒయు లు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారని తెలిపారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని సూచించారు. భద్రత తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ భద్రతా పరమైన అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ శ్రీ సిటీలో నిర్వహిస్తున్న పలు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు కులశేఖర్, విమల కుమారి, ఆర్డీఓ కిరణ్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : వికసిత్ ఆంధ్ర ఏ 2047 లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వికసిత్ ఆంధ్ర ఏ 2047లో భాగంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనపై జిల్లాలోని వివిధ సంబంధిత జిల్లా శాఖల అధికారులతో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఏ2047 దిశగా జిల్లాకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను 12 అంశాల ప్రాతిపదికన రూపొందించాలని జిల్లా స్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవారంగం వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులకు లాభసాటి దిశగా చేయవలసిన అంశాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యత కలిగిన వారిని సిద్ధం చేయడం, టూరిజం, ఏకో టూరిజం అభివృద్ధి ఇలా ప్రతీ రంగంలో వృద్ధికి సంబంధిత శాఖల పరిధిలో సామర్థ్యాలను అంచనా వేసుకొని ఉన్న ప్రతి కుటుంబాలను మార్గదర్శకంగా తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే పథకాలు పేదరికాన్ని తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డ్వామా పీడీ రాజశేఖర్, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఇ లు, చంద్రశేఖర్, ఉమా మహేశ్వర రెడ్డి, విజయకుమార్ సిపిఓ సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ,ఉద్యాన వన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ , మధుసూదన్ రెడ్డి డాక్టర్ ప్రభాకర్, డి ఇ ఓ దేవరాజులు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ రెడ్డి, డిఆర్‌డి ఎపి డి తులసి, జెడ్ పి సి ఎ ఓ గ్లోరీయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో సుందరీకరణకు చర్యలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: కలెక్టరేట్ లో సుందరీకరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణాన్ని పరిశీలించి ఆవరణలోశ్రీతీ వివేకానంద భవన్, జ్యోతిరావ్ పూలే భవన్, అంబేద్కర్ భవన్ లు చుట్టూ ఉన్న విశాలమైన ప్రాంతంలో గల పిచ్చి మొక్కలను తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలని హార్టికల్చర్ డి డి మధుసూధన్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టరేట్ లో పచ్చదనం పెంపునకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పద్మజ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తిరుపతి వెంకటేశ్వర మెడికల్ కళాశాల సూపరెంటెండెంట్ గా పనిచేస్తున్న పద్మజ చిత్తూరు వైద్య ఆరోగ్య శాఖలో ఏవోగా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ప్రమోషన్‌పై వచ్చారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.

డ్రోన్లతో దోమల మందు పిచికారీ

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్ : దోమల వృద్ధిని నియంత్రించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారీ చేస్తున్నట్లు కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు దోమల వృద్ధిని నియంత్రించడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నట్లు వివరించారు. శనివారం ఉదయం నగరంలోని బాలాజీ కాలనీ, ఓబనపల్లి ప్రాంతాల్లో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో వెక్టోబాక్ బయోలాజికల్ ఇన్సెక్టిసైడ్ మందును పిచికారి చేశారు. మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారి చేశారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా దోమల వృద్ధిని గణనీయంగా తగ్గించవచ్చు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో దోమ లార్వాల నియంత్రణకు మందులను పిచికారి చేస్తున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ప్రక్రియను కొనసాగించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, మలేరియా అసిస్టెంట్ మురళి, పాల్గొన్నారు.

నీటి కుళాయి సర్వే పరిశీలన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: : నగరంలో జరుగుతున్న ఇంటింటికీ నీటి కుళాయి సర్వే (వాటర్ సప్లై గ్యాప్ అనాలసిస్ సర్వే) ను నగర కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. శనివారం ఉదయం కమిషనర్ టెలిఫోన్ కాలనీలో పర్యటించారు. వార్డు అమినిటీ, అడ్మిన్ కార్యదర్శులు ఇంటింటికి నీటి కుళాయి సర్వే చేస్తున్న తీరును పర్యవేక్షించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటిని అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తోందని ఈ సర్వే క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి సదరు ఇంటికి కుళాయి కనెక్షన్ ఉందా లేదా ఉంటే రికార్డుల్లో నమోదయిందా.. లేదా? కుళాయి ఉండి రికార్డుల్లో నమోదు కానివి రికార్డుల్లో నమోదయి ఉండి కనెక్షన్ లేనివి నీరు ఏ సమయంలో సరఫరా అవుతుంది? వంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి శుభ్రమైన నీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో చేస్తున్న ఈ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ రమణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు:

గంగాధరనెల్లూరు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం (పిహెచ్‌సి)ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనీల్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీహెచ్సీ పరిధిలో సాధారణ జ్వరం, మలేరియా జ్వరం వచ్చిన బాధితులు ఉన్నారా? గ్రామాల్లో ఇప్పటి వరకు ఫీవర్ సర్వేలో చేశారా? ఎంతమంది గుర్తించారు?' అని పీహెచ్ సీ అధికారుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రికార్డులను, ల్యాబ్ ను పరిశీలించారు. ఆ తర్వాత ముక్కళత్తూరు లో వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాదేవి, పీహెచ్ లో శ్రీనివాసులు, ఎఎస్వో రామచంద్రా రెడ్డి, హెచ్ఈవో పీరుసాహెబ్ పాల్గొన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనీల్‌కుమార్

చెరుకు రైతులకు అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తవణంపల్లి : మండలంలో చెరుకు రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మురళీ మోహన్ పేర్కొన్నారు. తవణంపల్లి మండలంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అరగొండ బెల్లం అంటేనే ఒక ప్రత్యేకతని ప్రతి రైతుకు చెరుకు పండించాలని అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్‌ను ఆదేశించారు. మండల తహశీల్దారుకి మండలం లోని ప్రతి భూ సమస్యలను, దారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి అధికారి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి, జెడ్‌పిటిసి భారతి, మండల అధ్యక్షుడు దిలీప్, టిడిపి క్లస్టర్ సునీల్ కుమార్, మండల అధికారు లు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పాఠశాల చైర్మన్ ఎలక్షన్ వాయిదా

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కీలతోరిడీ గ్రామంలో పాఠశాల చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన విశేషం విదితమే. శనివారం చైర్మన్ నియామకానికి మండల అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓలు పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు కోరం లేకపోవడంతో వాయిదా పడినట్లు అధికారులు పేర్కొంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పార్టీల పరంగా చైర్మన్ నియమించాలన్నారు. కానీ వైసీపీకి సంబంధించిన విద్యార్థులు 18 మంది ఉండగా, టిడిపికి సంబంధించిన విద్యార్థులు 11 మంది ఉండడంతో అధికారులు ఎలక్షన్ పెడితే పాఠశాల చైర్మన్ పదవి వైసిపి అభ్యర్థులకే దక్కుతుందని చైర్మన్ పదవిని కోరం లేదని ఆపేశారు. దీనిపై జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఎలక్షన్ పద్ధతిలో ఎలక్షన్ నిర్వహించి పాఠశాల చైర్మన్‌ను ఎన్నుకునేలా చూడాలని గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ఆగని ఇసుక అక్రమ రవాణా

- ఇంటి పై కప్పు ఢీకొన్న టిప్పర్
- బాధ్యత ఎవరిదని బాధితుల గగ్గోలు

ప్రజాశక్తి -కుప్పం టౌన్ : ప్రభుత్వం ఇసుక రవాణా పై ఆంక్షలు తీసివేసి, ప్రభుత్వమే ఇసుక నిల్వలను ఏర్పాటుచేసి, ఉచిత ఇసుకను అందిస్తున్నా, వాటిని కాదని ఇసుక అక్రమ రవాణా దారులు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ అక్రమార్జనను కొనసాగిస్తున్నారు. అధికారులు సైతం ఇసుక అక్రమ రవాణా దారులపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు కుప్పం పట్టణంలో వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో శనివారం పట్టణంలో చోటు చేసుకున్న ఓ ఘటన ఇసుక అక్రమ రవాణా దారుల వైఖరికి, వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల వైఖరికి దర్పణం పడుతోంది. శనివారం కుప్పం పట్టణ పరిధిలోని ప్యాలెస్ రోడ్డు, రెస్కో కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మిస్తున్న భవనం కోసం టిప్పర్ వాహనంలో ఇసుకను తరలించడం జరిగింది. కాగా టిప్పర్ వాహనం నుండి ఇసుకను నూతనంగా నిర్మిస్తున్న భవనం వద్ద కిందకు దించుతున్న క్రమంలో పక్కనే ఉన్న రెండంతస్తుల భవనం గ్రౌండ్ ఫ్లోర్ పై కప్పు పెకిలిన ఘటన చోటు చేసుకుంది. ఇంటి పై కప్పు దెబ్బతిన్న శబ్దానికి ఇంటి యజమానులు బయటకు పరుగులు తీసి చూడగా, ఇసుకను తీసుకు వచ్చిన టిప్పర్ వాహ నం వల్ల వారి ఇంటి పైకప్పు దెబ్బ తిన్నట్టు గుర్తించా మన్నారు. అంతట వాహన దారుని విచారించగా వాహ నానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు సైతం లేదని, ముఖ్యంగా ఇసుకను తరలించడానికి ప్రభుత్వ అనుమతులు సైతం లేవని తెలిసిందంటూ బాధితులు తెలిపారు. అక్రమార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమ దారుల వల్ల ఎంతో శ్రమించి, ఆశగా నిర్మించుకున్న ఇల్లు దెబ్బతిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలంటూ బాధితులు కోరుతున్నారు.

ఇంటి పై కప్పును ఢీకొన్న ఇసుక లారీ

క్రైం న్యూస్

ఆటోను ఢీకొన్న కారు
పలువురికి గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఆటోను కారు ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం కేజీ సత్రం వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వి.కోట మండలం నడమంద్రంకు చెందిన బంధువులు యాదమరి మండలం ఓటెరుపల్లి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వంత గ్రామానికి ఆటోలో తిరిగి వస్తున్న సమయంలో పలమనేరు నుండి చిత్తూరు వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో ఆటోలో ఉన్న శివ, సురేష్, చిన్నమ్మ, రాజేష్‌కు గాయాలు అయ్యాయి. 108 పైలెట్ కృష్ణమూర్తి, అమ్ములు వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

దౌలాత్ (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి -పుంగనూరు: విద్యుత్ షాక్ తగిలి విద్యార్థి ప్రాణాపాయ స్థితిలో ఉండగా ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు శనివారం వైద్యులు నిర్ధారించారు. కొత్తపేటకు చెందిన మాజీ మిలటరీ ఉద్యోగి రఫిక్ కుమారుడు దౌలాత్(14) 9 వ తరగతి చదువుతున్నాడు. ఉదయం విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. విషయం తెలుసుకొని స్థానికులు బాలుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మున్సిపల్ ఛైర్మన్ హలీం బాష ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని దౌలత్ బాషాకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో సంప్రదించారు. అయితే అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన సిఐలు

ప్రజాశక్తి - పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరుకు కొత్తగా నియమితులైన అర్బన్, రూరల్ సిఐలు పలమనేరు అర్బన్ సీఐ నరసింహరాజు, పలమనేరు రూరల్ (పెద్దపంజాణి, బైరెడ్డి పల్లి) సీఐ మురళీ మోహన్‌లు శనివారం ఉదయం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛంతో సన్మానించారు.

క్యాన్సర్‌పై జాగ్రత్త అవసరం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పలమనేరు: క్యాన్సర్ వ్యాధిపై జాగ్రత్తగా వుండాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణకు సంబంధించిన పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్యాన్సర్‌ని నివారించేందుకు పలు అవగాహన కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే నివారణ చర్యలు సాధ్యమన్నారు. అనంతరం స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్‌లో రకాలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై పత్తికొండ పిహెచ్‌సీ వైద్యులు మల్లికార్జున రెడ్డి వివరించారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు టి ప్రభాకర్ రావు క్యాన్సర్‌కు చికిత్సలందించే ఆస్పత్రుల వివరాలు అందించారు. సెంట్రల్ యాక్షన్ కమిటీ ఛైర్మన్, సంఘ ప్రధాన కార్యదర్శి విబిటిరాజు క్యాన్సర్ లక్షణాలు, మొదట్లో వ్యాధిని ఎలా గుర్తించాలి? ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జనార్ధన్, పలమనేరు నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ప్రశంస

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఎంపికై శనివారం చిత్తూరులో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందారు. విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో కార్యదర్శి బాధ్యతలను నెరవేర్చినందుకు ప్రశంస పత్రం అందజేశారని జయశంకర్ తెలిపారు.

మేటి మందలో 104 వైద్య సేవలు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ మేటి మంద గ్రామంలో సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 104 సిబ్బంది వైద్య సేవలు గ్రామస్తులకు అందించారు. బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు కలిగిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమరనాథ్, ఎం ఎల్ హెచ్ పి శాంభవి, ఏఎన్ఎం మదనిక, ఆశ కార్యకర్తలు గుణవతి, నాగరత్న, శ్రీలక్ష్మి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలో పిఎం విశ్వకర్మ పథకంకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హులైన చేతి వృత్తి పనుల వారు స్థానిక గ్రామ సచివాలయంలో తమ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పథకానికి ఎంపికైన వారికి శిక్షణ,15 వేల రూపాయల పరికరాలు, 3 లక్షల రూపాయల వరకు బ్యాంకు రుణం పొందవచ్చునని తెలిపారు. వడ్రంగులు, పడవలు తయారీదారులు, ఆయుధ లేదా కవచ తయారీదార్లు, కమ్మరులు, తాళం తయారుదారులు, బంగారు ఆభరణాలు తయారు చేసేవారు, శిల్పులు, చర్మకార్లు, పాదరక్షలు తయారు చేసే వారు,తాపీ పని చేసేవారు, గంపలు, చాపలు, చీపురులు తయారీ వారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులు చేపట్టు వారు, ఆట బొమ్మలు, క్షురుకులు, రజకులు, పూలమాలలు అల్లేవారు, దర్జీలు, చేపలు పట్టేందుకు ఉపకరించే వలలు తయారు చేసే వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
రైతు సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి పి హేమలత

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: వరికొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని రైతు సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి హేమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకొని గత ప్రభుత్వం గానీ నేటి ప్రభుత్వం గానీ వరి కొనుగోలు కేంద్రాలు ఎక్కడ పెట్టకుండా రైతులు దళారుల వల్ల నష్టపోయే పరిస్థితి తెచ్చిందన్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాలలో నేడు ఎడగారు సీజన్లో ఎక్కువ పంట దిగుబడి అయిందని, దీని ధర పుట్టి 17 నుంచి 18000 ఉండగా నేడు 16,500 రూపాయలకు పడిపోయిందన్నారు. 1010 రకాల వరికి మంచి ధర ఉంటుందంటూ ప్రచారం చేసి, నేడు కర్ణాటకలో వీటి ధరలు పడిపోయాయని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. 1638 (సన్నాలు) రకం ఇటీవల 27 వేల నుండి ప్రస్తుతం 20 వేలకి పడిపోయింది ఆరుగాలం కష్టపడి వడ్డీలకు తెచ్చి పంట పెడితే నేడు ధర పడిపోతే రైతుల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులని ఆదుకోవాలని లేనిపక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి, కడా అధికారులు ప్రతిపాదనలు పంపాలని కోరారని డాక్టరు వైసి జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం జగన్నాధరావు తెలిపారు. ఎస్వీయు ప్రాంతీయ సంచాలకులు వి నిర్మల్ కుమార్, ప్రియ, కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో అందించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధిలో భాగంగా, కళాశాలకు అవసరమైన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, ప్రయోగశాల పరికరాలు, కళాశాల 25 ఎకరాల విస్తీర్ణానికి ప్రహరీ గోడ, బాల బాలికలకు వసతి గృహాలు, క్రీడా మైదానం మొదలైనవి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదనపు కోర్సులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కడా అధికారులను కోరామన్నారు. ఈ నూతన అదనపు కోర్సులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించి, విద్యార్థినివిద్యార్థులకు ఉపాధి పొందేలా వుండేటట్లు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కళాశాలలో డిప్లమా చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అదనపు నైపుణ్యాన్ని పెంపునకు మరిన్ని కోర్సులను త్వరలో కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ అడ్వాన్సు కోర్సులలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాలిడ్ ఎడ్జ్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాభివృద్ధికి ఉపయోగ పడుతుందని తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE:PUTTUR
I.P.No.15 of 2023

Between:
B.Prakash **...Petitioner/Debtor**
And:
G. Chiranjeevi Reddy and others
...Respondents/Creditors

Notice To Respondent No.15

To
P.Bhaskar S/o P.Venkateswarulu residing at Moolur Village, Pillari Kuppam Post, S.R. Puram Mandal, Chittoor District, Pincode-517167 Cell No. 9449126911.

Sir

Please take notice that the above case i.e., I.P.No.15 of 2023 is posted to 23-08-2024 for your appearance. You are therefore directed by the above said Hornble Court to attend on 23-09-2024 at 10:30A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.

By order of the Court
Sri R.ABISHEK REDDY, B.A., L.L.B.,
Advocate - Tirupati
Cell: 7396505701

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PUTTUR
OEP No. 16 of 2024
O S No 157 of 2012

Between
P. Lokanadham **...Decree Holder**
And
N.Lokesh Reddy **...Judgement debtor**

Notice U/o 21 Rule 22 CPC to Judgement debtor

To
N.LOKESH REDDY, S/o Gopal Reddy K.M.Puram Village and post Karveti Nagaram Mandal Chittoor District.

Sir,

Take notice the decree holder filed the above E.P. against you to recover the decree debt for attachment of the EP schedule properties and to bring sale and the EP stands posted to 30-08-2024 for your appearance. If you fail to appear before the court on that date at 10-30 AM and file your objections if any, the matter will be decided Exparte.

(By order of the court)
S.LAKSHMIPATHI,
Advocate for D.Hr,Puttur
Cell No.8099338401

IN THE COURT OF PRL. CIVIL JUDE (SENIOR DIVISION) OF CHITTOOR
I.A.No. 58 of 2024
O.S.No. 359 of 2013

Between
G.Surendra Babu... Petitioner/Plaintiff
And
B.Venkatesan & 2 others
...Respondents/ Defendants

NOTICE TO RESPONDENTS/ DEFENDANTS

R-1) B.Venkatesan, S/o Late S.Balaram
R-2) Minor V.Soumithri Rekha
D/o B.Venkatesan
R-3) Minor Srishashank
S/o B.Venkatesan
No.2 & 3 are rep by their Father B.Venkatesh as their Guardian
All are R/at D.No.16-431,MGR Road, Chittoor Town an & District.

Please take notice that the above named petitioner filed the above petition as against all of you seeking final decree basing on the preliminary decree dated 12-04-2016 and the above petition is posted to **26-09-2024** for your apperance. Please be present in the said date about 10-30 A.M either in person or through your advocate and to raise your objections if any, failing which the matter will be decided exparte in your absence.

Sd/-**E.RENUKA**
Advocate for Petitioner/ Plaintiff
Place:Chittoor, Date:13-08-2024

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KUPPAM
O.S.No: 169 OF 2023

Between:
V.Vasu **...Plaintiff**
And :
R. Vijay Kumar **...Defendant**

Summons to Defendant

To
R. Vijay Kumar, aged about 35 years, son of Raja, Hindu, residing at Pedda Bangarunatham Colony, Pedda Bangarunatham Village & Post, Kuppam Mandal.

Please take Notice that V.Vasu has filed a suit against you seeking for recovery of suit amount in the above matter and the same is posted for your appearance. Therefore the above suit is stands posted to: 12-09-2024 for your appearance before this honourable court in the above suit. Therefore you are hereby informed through this publication to appear in the above court on: 12-09-2024 at about 10.30 A.M.in person or through lawyer and submit your objections if any without fail. If you fail to appearance before this honourable court the suit will be disposed exparte against you.
Place: Kuppam.
Date: 16-08-2024.

By Order of Court
SIDDAVATAM NAGARAJA
R.ANIL KUMAR
Advocates, Kuppam.

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.No.511 of 2022

Between
K.Chandrakala and 2 others ... Plaintiffs.
And
A.Giri Babu and 2 others ... Defendant.

SUIT SUMMONS TO THE DEFENDANTS 1 TO 3

To
D1) A.Giri Babu, S/o A.Krishna Reddy, residing at C.R.Kandriga Village, Mahasamudram Post, Yadamari mandal, Chittoor district.
D2) S.Niranjan Reddy, S/o Subramanyam Reddy, residing at Pallicheruvu village and post, Thavanampalle Mandal,
D3) J.Uma Maheswar Reddy, S/o K.Jayarama Reddy, residing at D.No.28-781, Kannaiah Naidu Colony, Chittoor town & District.

Whereas the above named plaintiff has filed the above suit for Declaration on the file of above named Court against you and the same pending before the above named Court for your appearance on **04-09-2024**. This is to inform you if you have got any objection you may appear before the above named Court at **10-30A.M., on 04-09-2024** either in person or through an advocate and file your objections. If you fail do so, the matter will be decided expartee.

Sri. K.SURESH, B.A., B.L.,
Advocate,10-115,Gandhi Road Ext., CHITTOOR.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ
ఎడివిటి ఫీచర్ - కుప్పం | ప్రత్యేక సంచిక | 8 పేజీలు | ఆగస్టు 2024

కుప్పంలో అన్న క్యాంటిన్ ఆరంభం

ఎన్టీఆర్ ట్రస్టీ నారా భువనేశ్వరి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి - కుప్పం టౌన్

కుప్పం పట్టణంలో శుక్రవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు, కుప్పం నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ముందుగా స్థానిక టిడిపి నాయకులు కుప్పం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాతీయ అహ్మద్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, కడా పిడి వికాస్ మార్మత్, పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస రావు లతో కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ

కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున జనం అన్నా క్యాంటీన్ వద్దకు చేరుకున్నారు. క్యాంటీన్ ప్రారంభం రోజు స్వయంగా ఎమ్మెల్సీ తో పాటు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, బిజెపి కుప్పం నియోజకవర్గ శాసనసభ అధ్యక్షులు శివశంకర్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్, కడా పీడీలు స్వయంగా ప్రజలకు భోజనాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన రెండు నెలలలోనే రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్ లను ప్రారంభించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అన్నా క్యాంటిన్ నిర్వహణకు ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి కోటి రూపాయల విరాళం అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.

మణిమకుటం 'శాంతిపురం' సచివాలయం

ప్రజాశక్తి -శాంతిపురం

శాంతిపురం మండల సచివాలయం నియోజకవర్గ మాణిమకుటం గా నిలిచింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శాంతిపురం మండల సచివాలయాన్ని అతి సుందరంగా దేవాలయాన్ని పోలిన విధంగా నిర్మించారు. గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. రోల్ మోడల్ గా ఉన్న సచివాలయాన్ని చూసి జిల్లా అధికారులు చిత్తూరులో కలెక్టరేట్ ను నిర్మించారు. 35 సంవత్సరాల క్రితం శాంతిపురం కుగ్రామంగా ఉండేది. కుప్పం-పలమనేరు ఆర్ అండ్ బి రోడ్డు ఉండేది. 1982లో ఈ రోడ్డును ప్రభుత్వం జాతీయ రహదారి నెంబర్ 219గా మార్చింది. 1992లో రాష్ట్రంలో నూతన మండలాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాంతిపురంను కూడా మండల కేంద్రంగా మార్చారు. అనంతరం దినదినాభివద్ధి చెంది పెద్ద పట్టణముగా తయారయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కార్యాలయాల్లో ఒకే భవనంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో మాజీ ఎంపీపీ కీర్తిశేషులు ఈ వెంకట మునిరెడ్డి ఈ భవనాన్ని జన్మభూమి పథకంలో ఫుడ్ ఫర్ వర్క్ స్కీం ద్వారా కోటి రూపాయలు నిధులు వెచ్చించి నిర్మించారు. ఈ మండల సచివాలయంను 2004, ఏప్రిల్ 16న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి అప్పటి పాలకులు ప్రత్యేక చొరవ తీసుకొని సచివాలయం ప్రాంగణంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేసి, రకరకాల చెట్లు పూల మొక్కలు నాటించి సచివాలయం చుట్టూ పచ్చదనాన్ని పరిచారు. కార్యాలయం ముందర భాగం దేవాలయ గోపురాలు

శాంతిపురం మండల సచివాలయం

పోలిన విధంగా నిర్మించడంతో కొత్తగా వచ్చే వారికి ఇది ఒక దేవాలయం మాదిరిగా కనిపిస్తుంది. ఈ భవనం జాతీయ రహదారి పక్కనే ఉండడంతో సుదూర ప్రాంతాలకు చెందిన వారు ఇది ఒక దేవాలయంగా భావించి భక్తి భావనతో చూడడం విశేషం.

శాఖల వారీగా కార్యాలయాలు..

శాంతిపురం మండల సచివాలయంలోని మూడు అంతస్తులలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి శాఖల వారీగా ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేశారు. సచివాలయంలోకి ప్రవేశించగానే ఎడమవైపు మండల పరిషత్, కుడి వైపు తాసిల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. పై అంతస్తులో పంచాయతీరాజ్, ఈవోపీఆర్డీ కార్యాలయం, సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు కార్యాలయం కు వచ్చినప్పుడు ప్రజలతో సమావేశం కావడానికి వారి వారి హోదాల ప్రకారం ఎంపీపీ, జడ్పీటిసి చాంబర్లను కేటాయించారు. అలాగే మండల సచివాలయం వెనుక వైపు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం, వెనుకను ఉన్న ప్రాంగణంలో వెలుగు, ఉపాధి హామీ, ఇరిగేషన్, హౌసింగ్,పట్టు పరిశ్రమ శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేశారు. ఆవరణలోనే ఎం ఆర్ సి భవనం, గ్రంథాలయం ఏర్పాటు చేశారు.

వికలాంగులకు ర్యాంప్..

మండల సచివాలయం ముందరున్న మెట్లు పక్కన వికలాంగులు కార్యాలయంకు రావడానికి సౌకర్యవంతంగా రాంపును నిర్మించారు. మెట్లు ఎక్కి కార్యాలయంలో లోపలికి రాలేని వద్ధులకు కూడా ఇది సౌకర్యవంతంగా ఉంది.

దుకాణాలయ సముదాయం...

ప్రజలకు అన్ని విధాల సౌకర్యవంతంగా అన్ని వసతులు అందుబాటులో ఉండడానికి మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించారు. ఈ కాంప్లెక్స్ లో 8 అంగడి రూములను 8 మంది నిరుద్యోగులకు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించారు. ప్రతిరోజు ఆయా శాఖల అధికారులు కార్యాలయాలకు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించగలడానికి శాఖల వారీగా కేటాయించడంతో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నారు.

ప్రతి ఆదివారం జరిగే సంత

పేదవాడి సూపర్ మార్కెట్

ప్రజాశక్తి - శాంతిపురం

మండల కేంద్రానికి సమీపంలోని బడుగుమాకుల పల్లె ఆదివారం సంత పేదవాడి సూపర్ మార్కెట్ గా విరాజిల్లుతోంది. ఈ సంతను 1986వ సంవత్సరంలో అప్పటి కెనమాకుల పల్లె సర్పంచ్ జి వెంకట స్వామి నాయుడు స్థానిక పెద్దల సహకారంతో ప్రారంభించారు. మొదట్లో పశువుల సంతగా ప్రారంభించి ప్రస్తుతం ప్రధాన మార్కెట్ గా తీర్చిదిద్దారు. అంతేకాకుండా దినదినాభివద్ధి చెంది తినమాకుల పల్లె పంచాయతీ కి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. చంటి పాప పాలబుడ్డి నుండి ముసలివాడి తలపాగా వరకు అన్ని వర్గాల ప్రజలు రైతులకు అవసరమైన అన్ని రకాల వస్తువులు నిత్యవసరాలు ఇక్కడ లభ్యమవుతాయి. ప్రతి ఆదివారం కుప్పం పలమనేరు జాతీయ రహదారి పక్కన బడుగుమాకుల పల్లెలో జరిగే ఈ పశువు సంత మూడు రాష్ట్రాల కూడలిలో ఉండడంతో విశిష్ట ప్రాధాన్యత సంపాదించుకుంది. పాడి ఆవులు, కాడే ఎద్దులు దూడలు, గేదెలు, గొర్రెలు, కోళ్లకు ఇక్కడ మంచి గిరాకీ ఉంది. వీటిని కొనుగోలు చేయడానికి తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఈ రోడ్డు,


క్రయ విక్రయాలు జరుగుతున్న పశువుల సంత

ధర్మపురి,సేలం, క్రిష్ణగిరి, వేలూరు, గుడియాత్తం, వానియంబడి, చెందిన ములభాగలు, కోలార్, బంగారుపేట, కే జి ఎఫ్, మన రాష్ట్రంలోని పుంగనూరు, చిత్తూరు, పలమనేరు, బైరెడ్డిపల్లి ప్రాంతాల నుండి ఈ సంతకు వ్యాపారస్తులు వస్తుంటారు. పశువుల కొనుగోలులో ఇక్కడ కోట్ల రూపాయల డబ్బులు చేతులు మారుతుంటాయి. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పశువులు, ఆ తర్వాత కూరగాయలు నిత్యవసరాల సరుకుల దుకాణాల సంతను నిర్వహిస్తారు. మండలవాసులు వారానికి సరిపడా అన్ని రకాల వస్తువులు కూరగాయలను ఇక్కడ కొనుగోలు చేస్తారు. ఇక్కడ ఒకవైపు పశువులకు, గొర్రెలకు, కోళ్లకు, నిత్యవసర సరుకులకు, కూరగాయలు, తమలపాకులు, వస్త్రాలకు ఇలా ఒక్కో వ్యాపారానికి సంబంధించి వేరువేరుగా నిర్వహిస్తారు. అదేవిధంగా మండల పరిధిలోని తుమ్మిసిలో మంగళవారం, కనుమల దొడ్డిలో గురువారం, రాళ్ళబుదుగురు లో శనివారం రోజున వారపు సంతలు నిర్వహిస్తుంటారు. బయట ప్రాంతాల నుండి వ్యాపారస్తులు వచ్చి ఇక్కడ క్రియావిక్రయాలు చేస్తుంటారు. బయట ప్రాంతం నుండి జనం రావడంతో మండల కేంద్రంతో పాటు బడుగుమాకుల పల్లె లో వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. సంతల నిర్వహణ వల్ల పంచాయతీలకు లాభం చేకూరడంతో పాటు నాణ్యమైన సరుకులు దొరకడం లాభదాయకమైన అని ఇక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కుప్పం అడ్డా.. చంద్రబాబు గడ్డ..!

చంద్రబాబు పెళ్లినాటి ఫొటో

ప్రజాశక్తి- కుప్పం టౌన్

కుప్పంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా నారావారి పల్లెలో 1950వ సంవత్సరం, ఏప్రిల్ 20న జన్మించారు. తన స్వగ్రామంలో పాఠశాల లేకపోవడంతో పొరుగు గ్రామమైన శేషాపురంకు నడుచుకుంటూ వెళ్లి ప్రాథమిక విద్యను పూర్తిచేసిన ఆయన చంద్రగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి వరకు చదువుకున్నారు. తిరుపతిలో పదవ తరగతి పూర్తి చేసిన బాబు ఎస్వీ విశ్వవిద్యాలయంలో డిగ్రీతోపాటు, ఆర్థిక శాస్త్రంలో పీజీ పట్టా పొందారు. వ్యవసాయమే జీవనాధారంగా గల అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టిన బాబు పసితనం నుండే ప్రజాసేవ పట్ల ఆకాంక్షను పెంచుకున్నారు. ఆ ఆకాంక్ష తనను రాజకీయాల వైపు అడుగులు వేయించిందని అనేకసార్లు సభల్లో చెప్పేవారు. ఎస్వీ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న రోజుల్లోనే విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ చతురతను చాటుకున్న బాబు జాతీయ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడిగా తన సొంత గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామస్తుల మన్ననలు పొందారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా ఆయన చురుకుదనాన్ని, విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ చతురతను గమనించిన కాంగ్రెస్ అధిష్టానం 1978లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆయనకు చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యునిగా అవకాశం కల్పించింది. ఈ ఎన్నికలలో గెలుపొందిన బాబు కొంతకాలం చిన్నతరహా పరిశ్రమల అభివద్ధి సంస్థ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభను గుర్తించిన పార్టీ అధిష్టానం అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మంత్రివర్గంలో సాంకేతిక విద్య, సినిమాటోగ్రఫీ మంత్రిగా అవకాశం కల్పించింది.

సినిమాటోగ్రఫీ మంత్రి అయిన బాబు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అయిన నందమూరి తారక రామారావు దష్టిని ఆకర్షించారు. ఫలితంగా ఎన్టీఆర్ తన మూడవ కుమార్తె అయిన నందమూరి భువనేశ్వరుని బాబుకు ఇచ్చి 1981 సెప్టెంబర్ 10వ తేదీన వివాహం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రగామి నటుడు అయిన ఎన్టీఆర్ పేద ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న నినాదంతో 1982, మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారు. మామ పార్టీ స్థాపించినా చంద్రబాబు తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ లోనే కొనసాగారు. టిడిపి ఆవిర్భవించిన తొమ్మిది నెలలకే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికలలో టిడిపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవసరమైతే, పార్టీ ఆదేశిస్తే మామపై పోటీకి సిద్ధమని బాబు ప్రకటించడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అబ్బురపరిచింది. తాను నమ్మిన సిద్ధాంతాలపై తనకు ఉన్న నిబద్ధతను చాటుతూ బాబు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా రెండవసారి పోటీ చేశారు. ఈ ఎన్నికలలో బాబుపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన మేడసాని వెంకట్రామ నాయుడు విజయం సాధించారు. అదేవిధంగా టిడిపి రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సీట్లను గెలుపొంది, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక బాబు టిడిపిలో చేరారు. అనంతరం పార్టీలో అంచలంచెలుగా ఎదిగి ప్రధాన కార్యదర్శి స్థాయిని చేరుకోగలిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఎన్టీఆర్ 1984లో తన ఆరోగ్య దష్ట్యా గుండె చికిత్స నిమిత్తం అమెరికాకు వెళ్ళవలసి వచ్చింది. ఇదే అదునుగా భావించిన నాదెండ్ల భాస్కర్ రావు కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి, లోపాయికార ఒప్పందంతో టిడిపిలో ఎన్టీఆర్ విశ్వాసాన్ని కోల్పోయారని, టిడిపి ఎమ్మెల్యేలు తనకే మద్దతు తెలుపుతున్నారంటూ నాదెండ్ల అప్పటి రాష్ట్ర గవర్నర్ అయిన రామ్ లాల్ ను కలిసి తనను ముఖ్యమంత్రిగా నియమించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన రాష్ట్ర గవర్నర్ ఆంధ్ర రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కర్ రావు ను నియమిస్తూ, తన బలం నిరూపించుకోవడానికి ఒక్క నెల రోజులు గడువు ఇచ్చారు. ఇలాంటి గడ్డు కాలంలో బాబు రాజకీయ చతురత ఎన్టీఆర్ కు ఎంతగానో దోహదపడింది. ముఖ్యంగా గవర్నర్ నాదెండ్లకు ఇచ్చిన సమయం ముగిసేసరికి, బాబు టిడిపి ఎమ్మెల్యేలతో రాష్ట్రపతి ముందు కవాతు చేపట్టి టిడిపి బలోపేతానికి కషి చేశారు. ఫలితంగా నాదేండ్ల ముఖ్యమంత్రి అయిన 31వ రోజు తిరిగి రాష్ట్రానికి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ చెయ్యి జారిందనుకున్న ముఖ్యమంత్రి పదవిని తిరిగి తీసుకొని రావడంలో ప్రతిభను కనబరిచిన బాబును నాటి నుండి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్టీఆర్ ప్రకటించారు. ఆనాటి నుండి బాబు పార్టీలో కీలకంగా మారిపోయారు.

ఇది ఇలా ఉండగా 1989లో సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికలలో కుప్పం నియోజకవర్గ శాసనసభ్యుడిగా టిడిపి తరపున మొదటి సారి పోటీ చేసిన బాబు 50,098 ఓట్లు సాధించి గెలుపొందారు. బాబు కుప్పం నియోజకవర్గంలో గెలుపొందిన రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అధికారం కోల్పోయింది. ఆ సందర్భంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా తప్ప ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభలో అడుగు పెట్టేది లేదని ప్రకటించడం బాబుకు కలిసి వచ్చి, ఆయన ప్రధాన ప్రతిపక్ష నాయకుడి బాధ్యతలు చేపట్టారు. 1989లో తొలిసారి కుప్పం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైన బాబు కుప్పం నియోజకవర్గంలో ఓటమి ఎరగని నాయకునిగా ఎదిగారన్నది అతిశయోక్తి లేదనే చెప్పాలి. బాబు తొలిసారి కుప్పం నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు బాబును ఓడించడమే లక్ష్యంగా ప్రత్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు ప్రత్యర్థుల ప్రయత్నాలను తిప్పికొడుతూ, విజయాన్ని బాబు ఖాతాలో వేసుకుంటూ వచ్చారు. కుప్పం నియోజకవర్గ శాసన సభ్యునిగా పోటీ చేసిన బాబు అనేక పర్యాయములు ప్రచార కార్యక్రమానికే కాదు కదా కనీసం నామినేషన్ దాఖలు చేయడానికి సైతం రాకుండా

ఎన్టీ రామారావుతో..

గెలుపొందడం విశేషం. కుప్పంలో బాబును ఓడించడానికి ఎంతో మంది ఎన్నో విధాల ప్రయత్నం చేశారు. అందులో 2004లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సైతం స్థానికంగా బాబును బలహీనపరచడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, అప్పటి ఎన్నికలలో బాబుకు ప్రత్యర్థిగా పోటీ చేసిన సుబ్రహ్మణ్యం రెడ్డిని చిత్తూరు జిల్లా జడ్పీ అధ్యక్ష పదవికి ఎన్నిక చేశారు.

ఇదంతా ఒక ఎత్తు అయితే 2019-24 మధ్యకాలం బాబుకు గడ్డుకాలంగా చెప్పవచ్చు. 2019 ఎన్నికలలో కుప్పం నియోజకవర్గంలో బాబు గెలుపొందినా రాష్ట్రవ్యాప్తంగా యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో బాబుకు చిరకాల ప్రత్యర్థిగా చెప్పుకునే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జగన్ ప్రభుత్వంలో కీలకంగా మారారు. అనంతరం బాబును కుప్పంలో ఓడించే బాధ్యతను అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దిరెడ్డికి అప్పగించడం జరిగింది. పెద్దిరెడ్డి సైతం తన చిరకాల ప్రత్యర్థి అయిన బాబును ఎలాగైనా రాజకీయంగా ఓడించడమే లక్ష్యంగా తన సొంత నియోజకవర్గమైన పుంగనూరు కన్నా కుప్పం నియోజకవర్గం పై ఎక్కువ దష్టి సారించడం రాష్ట్ర ప్రజలను సైతం అబ్బురపరిచింది. పెద్దిరెడ్డికి వీలు పడిన ప్రతిసారి కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తూ, స్థానిక వైసీపీ నాయకులకు అందుబాటులో ఉంటూ, 2024 సార్వత్రిక ఎన్నికలలో బాబును ఓడించి తీరుతామని ప్రకటించిన ఘటన పలుమార్లు చోటుచేసుకుంది.

ఇలాంటి పరిస్థితులలో 2019 - 24 మధ్యకాలంలో జరిగిన సార్వత్రిక, గ్రామ పంచాయితీ ఎన్నికలలో పెద్దిరెడ్డి ప్రభావంతోనే కుప్పం నియోజకవర్గ పరిధిలో వైసిపి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోగలిగింది. ప్రధానంగా నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పురపాలక సంఘం ఎన్నికలలో రాష్ట్ర మంత్రి అయిన పెద్దిరెడ్డి స్వయంగా కుప్పం పట్టణంలో పాగా వేసి, పుర వీధులలో తిరుగుతూ, ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఒక్కరిని పలకరిస్తూ పురపాలక సంఘం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో వైసీపీ తరఫున రాష్ట్ర మంత్రులు, ముఖ్య నాయకులు పాల్గొనడం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులను, రాజకీయ ప్రముఖులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. పెద్దిరెడ్డి కషి ఫలించి కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పీఠాన్ని వైసిపి అభ్యర్థి అయిన డాక్టర్ సుధీర్ ఆదిరోహించి చరిత్ర సష్టించారు. కుప్పం పురపాలక సంఘంతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల జడ్పీటిసి, ఎంపీటీసీ స్థానాలలో సైతం ఎక్కువ స్థానాలను వైసిపి సాధించుకొని, నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు చిత్తూరు జిల్లా జడ్పీ పీఠాన్ని సైతం అధిరోహించింది. స్థానిక ఎన్నికలలో కుప్పం నియోజకవర్గ పరిధిలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న వైసిపి 2024 సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబును ఓడించి తీరుతామని స్థానిక వైసీపీ నాయకులతో పాటు అధినాయకులు సైతం ప్రగల్భాలు పలికారు. ఇది నాణ్యానికి ఒకవైపు అయితే మరోవైపు వైసీపీ హయాములో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక, గ్రామపంచాయతీ, పురపాలక సంఘం, నగర పాలిక ఎన్నికలలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలతో, అన్యాయాలతో, రౌడీయిజంతో అప్రజాస్వామికంగా గెలుపొందారన్నది టిడిపి సానుభూతిపరులతో పాటు రాజకీయ విశ్లేషకుల మాట. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ప్రగల్భాలు పలికిన కుప్పం నియోజకవర్గ ప్రజలు మాత్రం బాబుకే నీరాజనం పట్టారు. ఫలితంగా 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు కుప్పం నియోజకవర్గం నుండి 48,006 ఓట్ల ఆధిక్యంతో గెలుపొంది చరిత్రను సష్టించారు. అందుకే బాబు ప్రత్యర్థులతో సహా రాష్ట్ర ప్రజలు, రాజకీయ విశ్లేషకులు సైతం కుప్పం గడ్డ చంద్రబాబు అడ్డ అని అంటారు.

కుప్పం రోడ్డుషోలలో చంద్రబాబు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన
అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని
సందిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
Agriculture
ప్రజాశక్తి అభిమాని
కుప్పం, చిత్తూరు జిల్లా.

డిఎస్పి కార్యాలయానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-కుప్పం టౌన్

నూతన డిఎస్పి కార్యాలయానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మాత్, డాక్టర్ సురేష్ బాబు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో మార్కెట్ గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. దీంతో కుప్పం కొత్తపేటలో నూతన డిఎస్పి కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని వారు పరిశీలించారు. గతంలో కొత్తపేటకు వెళ్లేందుకు రైల్వే గేటు మార్గంలో వెళ్లేవారు. ప్రజలు కొత్తపేటకు వెళ్లేందుకు రైల్వే అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయడంతో రైల్వే గేట్ ఉన్న చోటులో అడ్డంగా గోడను రైల్వే అధికారులు నిర్మించి రాకపోకలు ఆపివేయడాన్ని ప్రజలు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ తోపాటు ఎమ్మెల్సీ, కడా పిడి, సురేష్ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
Sub Register
ప్రజాశక్తి అభిమాని
కుప్పం, చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్
శాంతిపురం ప్రాజెక్ట్
శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
ఆర్.సోమశేఖర్
టి.ఎ.మరియు జె.ఇ. (ఇన్‌చార్జ్)
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, గుడుపల్లి మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
నోబుల్ స్కూల్
NOBLE
English Medium School
Thummisi Road, Santhipuram - 517 423
Chittoor Dt. A.P.,
Step in to the Journey of Success
with NOBLE For Quality Education
బస్సు సౌకర్యం కలదు
Correspondent :
Suresh Royal
Contact More Details:
6302602340,
9963518238
N. SREENIVASULU

వైద్యులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మాజునాథ్

ప్రజాశక్తి, కుప్పం టౌన్

దేశంలో వైద్యుల భద్రత బాధ్యతలు ప్రభుత్వమే తీసుకోవాలని ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మాజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య ఘటన దేశాన్ని కుదిపేస్తోందన్నారు. ఈ దాడిని ఖండిస్తూ కుప్పంలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వైద్యురాలి పై దాడిని వ్యతిరేకస్తూ శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఓపిడి సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఐతే రోగుల ఆరోగ్య దృష్ట్యా అత్యవసర సేవలు మాత్రం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి -గంగవరం

తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని తెలుగు సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు తులసి నగర్ నాయుడు, కార్యదర్శి పుష్ప శనివారం విజయవాడలో రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రకాష్‌ను కలుసుకొని వినతి పత్రం అందించినట్లు ఆయన తెలియజేశారు. మంత్రి స్పందించి వెంటనే విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసి, చర్చించి అన్ని పాఠశాలల్లో భాషా దినోత్సవం ఘనంగా జరుపుకునేలా తమ వంతు ప్రయత్నిస్తామని ఆయన అన్నట్లు తెలియజేశారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
C. GREETA, APM
S. BHGYALAXMI, CC
K.RAMACHANADRA, CC
T. GOPINATH, CC
S. KRISHUDU, CC
D. VENKATASWAMY, CC
వెలుగు సిబ్బంది శాంతిపురం మండలం


తెలుగుతల్లి విగ్రహాన్ని అందిస్తూ...

ద్రావిడ భాషల సమాహారం

ప్రజాశక్తి - గుడిపల్లి

ద్రావిడ రాష్ట్రాల కూడలిలోని కుప్పం ప్రాంతంలో 1997, అక్టోబర్ 20న ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ద్రావిడ భాషలు, సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి పరుచుకునే లక్ష్యంతో ద్రావిడ విశ్వవిద్యాలయం ఏర్పాటయ్యింది. విశ్వవిద్యాలయ స్థాపన కోసం ప్రభుత్వం 1000 ఎకరాలకుపైగా స్థలాన్ని కేటాయించింది. కంప్యూటర్ సైన్స్, సిడిఎల్పి, చరిత్ర విభాగాలతో ప్రారంభమై ప్రస్తుతం 30 విభాగాలకు విస్తరించింది. ద్రావిడ విశ్వవిద్యాలయం క్యాంపస్ పచ్చదనంతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ప్రస్తుతం ద్రావిడ విశ్వవిద్యాలయం వివాదాలకు దూరంగా అభివృద్ధి పథంలో ముందుకెళుతోంది.

ద్రావిడ భాషలు, సంస్కృతులపై విస్తృతమైన పరిశోధనలు వర్సిటీలో కొనసాగుతున్నాయి. సంస్కృతి, భాష, చరిత్ర పరిరక్షణకు నాలుగు రాష్ట్రాల నుంచి 27 భాషల్లో అనేక వందల మంది పరిశోధకులు, పరిశోధనలకు వేదికగా నిలిచింది. వందల సంఖ్యలో గ్రంథాలు.. వేల సంఖ్యలో పరిశోధనల పత్రాలు ప్రచురించి ద్రావిడ భాష, శాస్త్ర, జానపద కళలకు జీవం పోస్తోంది. ఇప్పటి వరకు 500 మందికి పైగా విద్యార్థులు పిహెచ్‌డి పట్టాలు అందుకున్నారు. జానపద కళలు, భాషలు ఇలా అనేక అంశాలపై పరిశోధనలు సాగుతున్నాయి. వర్సిటీకి మొదట వీసీగా వచ్చిన ఆచార్య అరుణాచలం నుండి ప్రస్తుత వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ వరకు -ప్రతి ఒక్కరూ వర్సిటీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించారు.

వర్సిటీకి నాక్ "బి" గ్రేడు గుర్తింపు.....

ద్రావిడ విశ్వవిద్యాలయ అభివద్ధికి "నాక్" గుర్తింపు కోసం 2018, ఆగష్టు 9, 10, 11వ తేదీల్లో ఐదుగురు బృందంతో కూడిన నాక్ కమిటీ సభ్యులు వర్సిటీని సందర్శించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. సెప్టెంబర్లో వర్సిటీకి నాక్ "బి" గ్రేడును కేటాయించారు. దీంతో ద్రావిడ విశ్వవిద్యాలయం దేశ, ప్రపంచ పుటల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంది. ఈ గుర్తింపు కారణంగా వర్సిటీకి అదనంగా యు.జి.సి నుండి సంవత్సరానికి రూ.5 కోట్ల వరకు నిధులు రానుంది. అదేవిధంగా వర్సిటీ అభివద్ధికి నాక్ గుర్తింపు ఎంతగానో దోహదపడింది.

దేశంలోనే స్వచ్ఛ క్యాంపస్లో 9వ స్థానం

ద్రావిడ విశ్వవిద్యాలయానికి స్వచ్ఛ క్యాంపస్ ర్యాంకింగ్ భారతదేశంలోనే 9వ స్థానం లభించింది. దేశ నలుమూలల నుండి విద్యా సంస్థలు 6 వేలకు పైగా దరఖాస్తులు చేసుకున్నారు. కమిటీ 200 విద్యా సంస్థలను స్క్రూట్నీ చేసి స్వచ్ఛభారత్ కమిటీ సభ్యులు విద్యా సంస్థల్లో పర్యటించి నివేదికలు పంపారు. వీటిలో మొదటి పది స్థానాలను ప్రకటించగా ద్రావిడ విశ్వవిద్యాలయానికి 9వ స్థానం దక్కింది. ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని వర్సిటీ వైస్ ఛాన్సరల్, రిజిస్ట్రార్లు అక్టోబర్ 1, 2018న అందుకున్నారు.

ఆడిటోరియం, లైబ్రరీ భవనాలు వర్సిటీకి మచ్చుతునకలు

వర్సిటీలోని ఆడిటోరియంలో భాగంగా ఓ వైపు సెమినారు హాలు, మరో వైపు ఆడిటోరియంను నిర్మించారు. వర్సిటీలో ఆడిటోరియం, నూతన లైబ్రరీ భవనాలు మచ్చుతునకలుగా నిలుస్తుంది. ఈ లైబ్రరీ భవనాన్ని యు.జి.సి నిధులతో రూ.4,00,19,256లతో నిర్మించారు. దీంతో పాటు వర్సిటీ హాస్టల్ భవనాలు, ప్రతి విభాగం వద్ద పార్కింగ్ షెడ్లును నిర్మించారు. అదేవిధంగా వర్సిటీలో నూతన హెల్త్ సెంటర్ భవనాన్ని పూర్తి చేసి ప్రారంభించారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో 7వేల పుస్తకాలతో ప్రారంభమైన గ్రంథాలయం నేడు.. 90 వేలకుపైగా పుస్తకాలను కలిగివుంది. 2012లో ఏర్పాటైన డిజిటల్ గ్రంథాలయంలో ప్రతి విద్యార్థి ఉచితంగా గంటపాటు అంతర్జాల సేవలు పొందే అవకాశాన్ని కల్పించారు. ప్రతి రోజూ విద్యార్థులు డిజిటల్ గ్రంథాలయంలో అంతర్జాల సేవలు అందుకుంటున్నారు.

వర్సిటీలో శిల్పకళా సౌందర్యం...

ద్రావిడ విశ్వవిద్యాలయంలో కర్ణాటక శిల్పకళా అకాడమీ సహకారంతో శిల్పకళలపై జరిగిన వర్కుషాపులో రూపుదిద్దుకున్న 10 శిల్పకళా ఖండాలను విశ్వవిద్యాలయంలో వ్యూహాత్మక ప్రదేశాల్లో అమర్చడంతో పాటు ప్రతి విభాగం ముందు రాతిఫలకలపై ఆయా విభాగం యొక్క ప్రాధాన్యతను, ఆశయాలను తెలిపే విధంగా అమర్చారు. దీంతో వర్సిటీ క్యాంపస్లో శిల్పకళా సౌందర్యంతో అందర్నీ ఆకర్షిస్తున్నాయి.

ప్రచురణల కేంద్రంతో పుస్తకాలు, జర్నల్స్ ప్రచురణలు...

ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురణల కేంద్రం ద్వారా ద్రావిడ భాషలతో పాటు ఆంగ్లంలో పుస్తకాలను ప్రచురిస్తున్నారు. ప్రస్తుతం ప్రచురణల కేంద్రం ద్వారా తెలుగు, తమిళం, కన్నడం, తుళు, మళయాలం భాషలతో పాటు ఆంగ్లంలో 300 పుస్తకాల దాకా ప్రచురించి దేశం మొత్తం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో పాటు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, ఆంగ్ల భాషల్లో పరిశోధన పత్రికలు వెలువరిస్తున్నారు.

ద్రవిడ జానపద కళల పరిరక్షణ....

జానపద కళల పరిరక్షణకు వర్సిటీలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి.. పురాతన వస్తువులు సేకరించి ఒక ప్రదర్శన శాలను అందుబాటులో ఉంచారు. జానపద గిరిజన అధ్యయన శాఖ తరపున విస్తృత స్థాయిలో పరిశోధనలు సాగించడానికి అంతరించిపోతున్న చిన్నచిన్న భాషలను గుర్తించి వాటిని భద్రపరచడం జరుగుతోంది.

మూలికలపై పరిశోధనలు...

భారతదేశంలో అంతరించిపోతున్న మూలికా వైద్యాన్ని భావితరాలకు అందించాలన్న ఆశయంతో విశ్వవిద్యాలయంలో మూలికా వనాన్ని ఏర్పాటు చేశారు. 10 ఎకరాల విస్తీర్ణంలో 2500 వనమూలికల మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కలతో బయోటెక్నాలజీ విభాగం పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థులు ప్రయోగాలు చేస్తున్నారు.

వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

ద్రావిడ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తున్నాం. వర్సిటీలో విద్యార్థులకు హాస్టల్స్, మెస్, ఇంటర్నెట్, త్వరితగతిన పరీక్షలు, ఫలితాలు విడుదల లాంటి అన్ని మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నాం. ఇప్పటికే వర్సిటీకి జి ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ను సాధించాం. ద్రావిడ విశ్వవిద్యాలయం ఏర్పాటైన లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాం. వర్సిటీ న్యాక్ ఏ గ్రేడు గుర్తింపుకు అన్ని విధాలా శ్రమిస్తున్నాం.

-ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి

రేణిగుంట ఎస్టేట్‌లో తిరుపతి ఎడిషన్

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.


విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు-దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ - ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. 2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన దృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

1990
ప్రజాశక్తికి మరోమలుపు

కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 'దిక్సూచి' యూనివర్సిటీ విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది.

'బాబు'కు అండదండగా...

కుప్పంలో 'కంచర్ల' ముద్ర

ప్రజాశక్తి- కుప్పం టౌన్

తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు అయిన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ 1981 ఏప్రిల్ 29వ తేదీన ప్రకాశం జిల్లా కందుకూరు లో జన్మించారు. బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన అనంతరం ఆయన గ్రామీణ అభివద్ధి పై ఎం ఏ సైతం పూర్తి చేశారు. అనంతరం ప్రకాశం ఎడ్యుకేషనల్ గ్రూప్, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, ప్రకాశం పీజీ కళాశాల, ప్రకాశం పాలిటెక్నిక్ కళాశాలలకు డైరెక్టర్ గా కొనసాగుతూ, అమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారిగా సైతం పనిచేస్తున్నారు. అంతేకాక ఇగ్నైట్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సన్స్ సోలార్ ఎవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలకు మేనేజింగ్ డైరెక్టర్ గా సమర్థవంతంగా పనిచేస్తున్నారు. సామాజికంగా సంపన్న కుటుంబానికి చెందిన ఆయన స్వతహాగా సమాజ సేవ పై ఆసక్తి పెంచుకొని, పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో కంచర్ల ఫౌండేషన్ ను ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందించడంతోపాటు ముఖ్యంగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా కందుకూరు నియోజకవర్గంలోని 22 జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రోబోటిక్స్ పై ఉచిత అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు పదివేల మంది విద్యార్థులు శిక్షణ పొందడంతో పాటు ధవపత్రాలను సైతం సొంతం చేసుకున్నారు. అదేవిధంగా ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తూ వారి కళాశాల రుసుమును చెల్లించడానికి కూడా ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించింది. అంతేకాక యువతను, విద్యార్థులను క్రీడల వైపు ఆకర్షితులను చేయడానికి, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నగదు బహుమానాలు అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకోసం నియోజకవర్గ పరిధిలో రక్తదాన శిబిరాలను, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటి, వాటిని పరిరక్షించే బాధ్యతను సైతం చేపట్టారు. నియోజకవర్గ పరిధిలో పాడి పరిశ్రమకు చేయూతనిస్తూ, పాడిపశువులకు ప్రత్యేకంగా వెటర్నరీ అంబులెన్స్ ను నిర్వహిస్తూ, పాడి రైతులకు చేయూతనిస్తున్నారు. ఇన్ని రకాల సేవ కార్యక్రమాలను చేపట్టిన తన సేవలను ఇంకా ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో రాజకీయాల వైపు మొగ్గుచూపారు. ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అభివద్ధిని చూసి, ఆయన రాజకీయ చతురతకు ఆకర్షితులైన కంచర్ల తెలుగుదేశం పార్టీలో చేరి 2008లో తెలుగుదేశం పార్టీ తెలుగు సాంకేతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. క్రమేపి 2009 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి స్టార్ కంపెనింగ్ కమిటీ సభ్యునిగా, బ్రింగ్ బాబు బ్యాక్ బందంలో కీలక సభ్యునిగా పనిచేసిన కంచర్ల 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కందుకూరు జడ్పిటిసి సభ్యునిగా గెలుపొందారు. టిడిపి ఆవిర్భావం నుండి కందుకూరిలో కంచర్ల గెలుపు రెండవసారి కావడం ఆయనకు కలిసి వచ్చింది. దాంతో జిల్లా జడ్పిటిసి సభ్యుల సంఘం అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో పార్టీ బలోపేతానికి పార్టీ చేపట్టిన నాయకత్వ శిక్షణ కేంద్రాన్ని తమ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన సుమారు 33వేల మంది టిడిపి కార్యకర్తలకు నాయకత్వ శిక్షణను అందించడానికి సహకరించారు. అలాగే 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు పార్లమెంటులో సేవా మిత్రా శిక్షణా కేంద్రాలకు డైరెక్టర్గా సైతం పనిచేశారు. 2021 నుండి తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైనా ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఓవైపు విద్యాసంస్థలు, పరిశ్రమలు నిర్వహిస్తూ, మరోవైపు పేద ప్రజలకు సేవ చేస్తూ, టిడిపి బలోపేతానికి సైతం చురుకుగా పనిచేస్తున్న కంచర్ల సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం 2023 లో జరిగిన శాసనమండలి ఎన్నికలలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా అవకాశం కల్పించింది. ఈ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా అప్పటి అధికార వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను, పన్నిన పన్నాగాలను తిప్పి కొట్టి 34,110 ఓట్ల ఆధిక్యతతో గెలిచి, తన గెలుపును నారా లోకేష్ కు అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు.

ఇది ఇలా ఉండగా వైసిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకుల పై అన్యాయాలు, అక్రమాలు, దాడులు జరుగుతూనే ఉండేది. ఈ దాడులను భరించలేక అనేక మంది టిడిపి సానుభూతిపరులు, నాయకులు పార్టీని వీడి వైసీపీలో చేరిన వారు లేకపోలేదు. ఇది ఒక ఎత్తు అయితే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో సైతం తెలుగు తమ్ముళ్లపై వైసిపి దాడులు కొనసాగుతూనే ఉండేది. ఎలాగైనా కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబును ఓడించి వైసిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అప్పటి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఫలితంగా అప్పటిలో జరిగిన స్థానిక ఎన్నికలలో వైసిపి ఆధిక్యతను ప్రదర్శించి, స్థానిక ఎన్నికలతో పాటు పంచాయతీ ఎన్నికలలో సైతం నియోజకవర్గ పరిధిలో అత్యధిక సీట్లను కైవసం చేసుకుంది. అంతేకాక నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పదవిని కైవసం చేసుకుని వైసీపీ జెండాను ఎగురవేసింది. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యతను నిర్వహిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో పరిస్థితులను చెక్కపెట్టే బాధ్యతలు కంచర్లకు అప్పగిస్తూ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. అప్పటినుండి కంచర్ల కుప్పంలో బాగా వేసి, వైసిపి ఆగడాలను అరికడుతూ, దాడులను ఎదుర్కొంటూ బాబు గెలుపు అధ్యయంగా పనిచేశారు. ఇందులో భాగంగా స్థానిక టిడిపి నాయకులను సమన్వయం చేసుకొని, యువతను ప్రోత్సహిస్తూ, టిడిపి సానుభూతిపరులలో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగారు. ప్రధానంగా 2024 సార్వత్రిక ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యం అన్న నినాదాన్ని ప్రజలలోనికి తీసుకెళ్లడానికి వివిధ కార్యక్రమాలను చేపడుతూ, ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు 48, 006 ఓట్ల మెజారిటీ సాధించడంలో కీలకపాత్ర పోషించారు.

సిఎం ఇలాకాలో చిరుద్యోగులపై వేధింపులు

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నేటి వరకు జిల్లాల్లో వివిధ రంగాల కార్మికులను 370 మందని అక్రమంగా తొలగించారు. ఈ తొలగింపులన్నీ రాజకీయ అక్రమ తొలగింపులే. దీనికి చట్టబద్ధత లేదు. స్థానిక గ్రామ పెద్దలు కక్షలతో తొలగిస్తున్నారు. కొత్తవారిని ఈ ఖాళీలలో ఉద్యోగాల్లో నియమించి లక్షల్లో డబ్బులు దండుకోవాలన్నది కొందరు నాయకుల ప్రయత్నం. ఇప్పటికే సంఘమిత్రను తొలగించి కొత్త వారిని పెట్టుకోవాలంటే 5లక్షలు అడుగుతున్నారు. జిల్లాల్లో కార్మికులను బలవంతంగా ఉద్యోగాల నుండి బయటకు గెంటివేస్తున్నారు. జిల్లాలో వివోఎ, ఆర్.పిలు (వెలుగు), మధ్యాహ్న భోజన కార్మికుల (వంటమ్మలు), ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా, అంగన్‌వాడీ, తదితర ప్రభుత్వ రంగాల్లో పని చేసే వేలాది మంది కార్మికులను తొలగించే హక్కు వీరికి ఎవరు ఇచ్చారు? ఏ చట్ట ప్రకారం తొలగిస్తున్నారు? సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నిస్తున్నది. జిల్లాలో పీల్డ్ అసిస్టెంట్స్‌ను ఇప్పటికే 70మందిని తొలగించారు. జిల్లాలో 35మంది వంటలమ్మలను తొలగించారు. విఓఎ, ఫీల్డ్ అసిసెంట్లు, ఆశా, అంగన్‌వాడీలతో సహా అక్రమంగా వందలాది మందిని తొలగిస్తున్నారు. మహిళలపై దౌర్జన్యం చేసిన రాజకీయ నాయకుల ఒత్తిడికి భయపడి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా కార్మికులు ముందుకు రావడం లేదు. ఎస్ఆర్ పురం మండలంలో మహిళా గ్రూపులన్ని వివోఏకు మద్దతు ఇచ్చినా మా ప్రభుత్వం మా ఇష్టం అని బెదిరిస్తున్నారు. ఏపిఎంలు కూడా నాయకులు మాటలు వింటున్నారు.

ఉద్యోగులు ఎవరైనా తప్పు చేస్తే మెమోలు ఇవ్వాలి. కార్మికుల నుండి సంజాయిషీ తీసుకోవాలి. దీనిపై అధికారులు సంతృప్తి చెందకపోతే విచారణ చేయాలి. విచారణ చేయకుండా తొలగించడమనేది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. నోటీసు ఇచ్చామని తొలగించినా అది చెల్లదు. విచారణ చేసి నేరం రుజువు అయితే మాత్రమే కార్మికునిపై చర్యలు తీసుకోవచ్చు. మొదటి తప్పుకు హెచ్చరిక మాత్రమే చేయాలి. తీవ్రమైన తప్పులు జరిగాయని రుజువు అయినప్పుడు మాత్రమే ఇంక్రిమెంటు కోత విధిస్తారు. కానీ ఉద్యోగాల నుండి తొలగించరు. కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడమంటే కార్మికునికి ఉరిశిక్ష వేయడం లాంటిదే. ప్రైవేటు యాజమాన్యాలు మాత్రమే చీటికి మాటికి అక్రమంగా తొలగింపులకు పాల్పడుతుంటాయి. అప్పుడు కూడా కార్మికులు పోరాటం ద్వారా తిరిగి పనిలోకి చేరుతుంటారు. తప్పనిసరి అయితే కోర్టులను కూడా ఆశ్రయిస్తారు. ఇటీవల జరిగిన తొలగింపులన్నీ అక్రమ తొలగింపులే. రాజకీయ కక్షలతో చేపట్టిన అక్రమ చర్యలే. జిల్లాలో తొలగించిన వారందరినీ పనిలో పెట్టుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ లేనంత మెజార్టీతో ప్రజలు ఎన్నుకున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నెలకు రూ.3వేలు జీతం వచ్చే వంటలమ్మ మీద ఒంటి కాలితో యుద్ధానికి రావడానికి వీరికి సిగ్గు వేయడంలేదా? కొన్ని చోట్ల ఈ ఉద్యోగుల నుంచి బలవంతంగా రాజీనామా పత్రాలు తీసుకుంటున్నారు. రాజకీయ నాయకులు రాజీనామా పత్రం తయారు చేసి బలవంతంగా సంతకాలు పెట్టించినంత మాత్రన ఆ రాజీనామా చెల్లదు. ఈ రాజీనామా పత్రాలు ఎందుకూ పనికి రావు. టిడిపి నాయకులు కొందరు అధికారం వున్నదని అహంభావంతో తప్పుడు విధానాలు అవలభించడం సరికాదు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా ఉద్యోగుల తొలగింపులకు తెలుగుదేశం నాయకులు ఉసికొల్పుతున్నారు. చిన్న ఉద్యోగులయితే ఏమీ చేయలేరని భావించడం సరికాదు. చిన్న ఉద్యోగులు ఒంటరిగా లేరు. రాజకీయ దౌర్జన్యాలు కొద్ది కాలం ఏ పార్టీ అధికారంలో వున్నా చేయగలరు. కానీ శాశ్వతంగా చేయలేరు. అధికారులు కూడా అక్రమ తొలగింపులను అడ్డుకోకుండా మౌనం వహించడం మంచి పద్ధతి కాదు. కార్మికుల నుండి ఫిర్యాదులొచ్చినా చట్టాలను అమలు చేసి తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోకపోవడానికి అధికారులు కూడా బాధ్యత వహించాలి. గత ప్రభుత్వ కాలంలో ఆ పార్టీ నాయకులు చెప్పారని తప్పుడు పనులు చేసిన అధికారులు నేడు నాలుక కరుచుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు వుండవని పదేపదే ప్రకటించారు. గత ప్రభుత్వంలా కక్ష సాధింపులు, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారు. జిల్లా కలెక్టర్లతో సహా అధికారులు కార్మికులను తొలగించవద్దని కింది అధికారులకు ఆదేశాలు పంపుతున్నారు. అయినా అక్రమంగా తొలగించిన వారిని తిరిగి ఎక్కడా తీసుకోవడం లేదు. ఎమ్మెల్యేలు, మంత్రుల అండ లేకుండా స్థానిక నాయకులు దౌర్జన్యంగా కార్మికులను తొలగించగలరా? పెత్తందారుల వాదనలు అడ్డగోలుగా వున్నాయి. "మా పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇప్పటిదాకా మీరు తిన్నారు. ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారు" వంటి వాదనలు చేసే నాయకులకు రాజకీయ పదవులకు, ఉద్యోగాలకు తేడా కూడా తెలియదా? పైన పేర్కొన్న రంగాల్లో పని చేసే కార్మికులందరికీ సర్వీసు కండిషన్లు వున్నాయి. పని గంటలు, పని విధి విధానాలున్నాయి. వీరందరికి ప్రభుత్వం జీతం చెల్లిస్తున్నది. వీరికి నియామకపు పత్రాలున్నాయి. గత వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అక్రమ తొలగింపులకు పాల్పడ్డారు. దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు చేసిన సందర్భంగా ఇదే తెలుగుదేశం నాయకులు వచ్చి మద్దతు ప్రకటించి గొప్ప ఉపన్యాసాలు చేశారు. మరి వీరు అధికారంలోకి వచ్చిన వెంటనే రెట్టింపు స్థాయిలో వేధింపులు చేస్తున్నారు. ఏరు దాటే వరకు మల్లన్న – ఏరు దాటిన తరువాత బోడి మల్లన్న అన్న చందంగా టిడిపి వారు వ్యవహరిస్తున్నారు. ఇది ఎన్ని రోజులు సాగదు. చిన్న చిన్న వారు అందరూ ఐక్యమై పోరాడితే గత ప్రభుత్వం ఏమైంది తెలుసు కదా. ఆ పరిస్థితి తెచ్చుకోక ముందే ప్రభుత్వం మేల్కొని వేధింపులు మానుకుని ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.లేని పక్షంలో పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరిస్తూ....

వ్యాసకర్త వాడ గంగరాజు,- స్కీం వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు



ప్రకృతి అందాల నెలవు 'ననియాల'

ప్రజాశక్తి -రామకుప్పం

ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని రామకుప్పం మండల ననియాల అటవీ ప్రాంతంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు పనులు నిధుల లేమితో నీరసపడ్డాయి. ప్రకతి ప్రేమికులను, పర్యాటకులను ఆహ్లాదపరిచే అటవి, పర్యావరణం వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించే రీతిలో ఇక్కడ పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ననియాల ఏనుగుల పర్యాటక కేంద్రం సమీపంలోనే ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నారు.

ఇక్కడి పర్యావరణ పర్యాటక కేంద్రానికి విచ్చేసే పర్యాటకులు ఆనందభరితంగా విడిది చేసేందుకు అన్ని హంగులతో పూర్తిగా కొయ్య సామాగ్రితో కాటేజీలను ఏర్పాటు చేస్తున్నారు. గుడారాల రీతిలో ఈ కాటేజీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకం. అందులోనూ ఎయిర్ కండిషనర్ వంటి అధునాతన వసతులను పర్యాటకులకు అందించే విధంగా కషి చేస్తున్నారు. ఇక్కడ డార్మెటరీ నిర్మాణాలను చేపట్టడంతో పాటు కొయ్యల తో నిర్మించిన రెస్టారెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 500 మంది ఒక్కసారిగా పాల్గొనేందుకు వీలుగా సమావేశ మందిరాన్ని సైతం నిర్మిస్తున్నారు. ఇక్కడే ఈత కొలను ఏర్పాటు చేయగా డాల్ఫిన్లు ఆకర్షణగా నిలుస్తున్నాయి. పచ్చదనంతో కళకళలాడు తున్న ఉద్యానవనాలు ఉండగా పులులు, జింకలు, అడవి జంతువుల బొమ్మలు జీవం ఉట్టిపడేలా ప్రత్యేకంగా ఉన్నాయి. ఇక్కడి గజరాజుల సంరక్షణ కేంద్రంలో జయంత్, వినాయక అనే ఏనుగుల తో పాటు అడవి జింకలు ,దుప్పులు,నెమళ్ళు, కుందేళ్ళు వంటివి పర్యాటకులు చూసే విధంగా ఏర్పాట్లను సాగిస్తున్నారు. శిక్షణా ఏనుగులపై పర్యాటకులను ఎక్కించి అటవీ ప్రాంతంలో తిప్పుతూ ప్రకతి అందాలను దగ్గరగా చూపించాలన్నది ముఖ్య ఉద్దేశం. అంతేగాక అడవి ఏనుగులు గ్రామాలపైకి రాకుండా ఈ శిక్షణా ఏనుగులు జయంత్, గణేష్ ద్వారా వాటిని తరిమి వేయటం. ఇక్కడ పనులు పూర్తయితే ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి పెద్ద ఎత్తున ప్రకతి ప్రేమికులు, పర్యాటకులు తరలి వచ్చేందుకు ఆస్కారం ఉంది. వారాంతాలు ,పండుగలు, సెలవు దినాల్లో స్థానిక ప్రజలు ఇక్కడ ఏనుగుల పర్యాటక కేంద్రానికి విచ్చేసి గజరాజుల తో సెల్ఫీలు దిగి ఆనంద పడుతుంటారు.

ననియాల పర్యాటక కేంద్రానికి చేరుకోవాలంటే కుప్పం పలమనేరు జాతీయ రహదారి లోని రాజపేట క్రాస్ నుండి రామకుప్పం చేరుకుని అక్కడి నుండి ననియాల పర్యాటక కేంద్రానికి చేరుకోవాలి. అదేవిధంగా కుప్పం నుండి గోవిందపల్లి మీదుగా కూడా చేరుకోవచ్చు. ఇక్కడి పర్యాటక కేంద్రం అభివద్ధి వల్ల పర్యాటకులు ఇక్కడికి రావడం తో పాటు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచవచ్చు.